సగం సీట్లు కూడా భర్తీ కాలే!

- రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీట్ల భర్తీ అంతంతే
- నేడు ప్రవేశాలకు ఆఖరి తేదీ



రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాల

రామగుండం: అన్ని గ్రూపులకు సరిపడా తరగతి గదులు, అన్ని సబ్జెక్టులకు అధ్యాపకులు, డిజిటల్ విద్యాబోధన, సీసీ కెమెరాలు, లైబ్రరీ, ఉచిత పాఠ్య పుస్తకాలు, ల్యాబ్ మెటీరియల్, క్రీడా సామగ్రి, క్రీడా మైదానం అన్ని రకాల హంగులు రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాల సొంతం. కాగా జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, కంప్యూటర్ సైన్స్ గ్రూపులుండగా ప్రస్తుతం ఫస్టియర్‌లో అన్ని గ్రూపులు కలిపి కేవలం 85 మంది, సెకండియర్‌లో అన్ని గ్రూపులు కలిపి 100 మంది విద్యార్థులున్నారు.

ఒక్కో గ్రూపులో 40సీట్లు..

జూనియర్ కళాశాలలో 5 గ్రూపులుండగా ఒక్కో గ్రూపునకు 40 మంది విద్యార్థులు చేర్చుకునేందుకు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ నుంచి అనుమతి ఉంది. కానీ అందులో సగం సీట్లు కూడా భర్తీ కాకపోవడంపై ప్రిన్సిపాల్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఫస్టియర్‌లో 85 మంది విద్యార్థులు మాత్రమే ఉండగా ప్రభుత్వం మరోసారి ప్రవేశాలకు 16వ తేదీ వరకు పొడగించింది. ఇటీవల జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కల్పన కళాశాలను సందర్శించి విద్యార్థుల ప్రవేశాలు పెంచుకునేందుకు చర్యలు చేపట్టాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు.

అవకాశాన్ని వినియోగించుకోండి



ఇంటర్‌లో ప్రవేశం పొందేందుకు విద్యాశాఖ శనివారం వరకు చివరి అవకాశం కల్పించింది. కార్పొరేట్ హంగులను చూసి ఆకర్షితులు కావొద్దు. ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన డిజిటల్ విద్యాబోధన, క్వాలిఫైడ్ అధ్యాపకులు, ఉచిత పాఠ్య పుస్తకాలు లాంటి అనేక సౌకర్యాలు ఉన్నాయి. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. విద్యార్థులు కోరుకున్న గ్రూపులో అడ్మిషన్ పొందేందుకు శనివారంతో గడువు ముగియనుంది. – చింతలపాటి మదర్‌గౌడ్, ప్రిన్సిపాల్, జూనియర్ కళాశాల

ఓటు నమోదుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న కళాబృందం

జ్యోతినగర్: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని రామగుండం మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్ కోరారు. శుక్రవారం రామగుండం ప్రాజెక్టు లేబర్ గేట్ వద్ద ఓటు నమోదు, ఓటు హక్కు వినియోగంపై సాంస్కృతిక సారథి కళా బృందంతో ఏర్పాటు చేసిన ప్రదర్శన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని కార్మికులకు అవగాహన కల్పించారు. కళాబృందం సభ్యుల ప్రదర్శన ఆకట్టుకుంది.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

జూలపల్లి: 18 ఏళ్లు నిండిన యువత తప్పకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలని అంగన్‌వాడీ కార్యకర్త కళావతి, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకురాలు బండి శ్యామల కోరారు. మండలంలోని తెలుకుంటలో యువత, గ్రామస్తులకు ఓటరు నమోదు, సవరణపై గ్రామపంచాయతీ కార్యాయలంలో అవగాహన నిర్వహించారు.

'రసాయన విగ్రహాలు వద్దు-మట్టి విగ్రహాలు ముద్దు'



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

కాల్వశ్రీరాంపూర్: గణేశ్ ఉత్సవాల్లో మట్టి విగ్రహాలనే ప్రతిష్టిద్దాం, పూజిద్దాం అంటూ కాల్వశ్రీరాంపూర్‌లోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శుక్రవారం మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. రసాయన విగ్రహాలు వద్దు-మట్టి విగ్రహాలు ముద్దు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ చేటు-మట్టి విగ్రహాలు బెస్టు, డీజే సౌండ్ వద్ద-సంప్రదాయ కోలాటాలు ముద్దు, చప్పట్లతో భజన చేద్దాం-ఆరోగ్యాన్ని పెంచుకుందాం అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో సర్పంచు ఆడెపు శ్రీదేవి, వైస్ఎంపీపీ జూకంటి శిరీష, ఎంపీటీసీ మాదాసు సువర్ణ, ఎంఈవో ఆరెపల్లి రాజయ్య, హెచ్ఎం ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు సమత, భారతి, విద్యార్థులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి..



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లిరూరల్/కాల్వశ్రీరాంపూర్: బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని జాఫర్‌ఖాన్‌పేట గ్రామానికి చెందిన పలు పార్టీలకు చెందిన నాయకులు శుక్రవారం గులాబీ పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సర్పంచ్ దొమ్మటి శ్రీనివాస్, పార్టీ నాయకులు ఆడె చంద్రయ్య, తిప్పని శ్రావణ్, కారుకూరి సుధాకర్, కోఆప్షన్ సభ్యుడు పోచాలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కమాన్‌పూర్: మండలంలోని గుండారం గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ రాసకొండ ప్రేమసాగర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా మృతుని కటుంబానికి జెడ్పీచైర్మన్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు రూ.15వేలతో పాటు ఎంపీటీసీ కోలేటి చంద్రశేఖర్ 50కిలోల బియ్యం శుక్రవారం అందజేశారు. ఎంపీపీ రాసకొండ లక్ష్మి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ లక్ష్మీమల్లు, ఉపసర్పంచ్ చందు, ఇనగంటి రామారావు, రాసకొండ రవి, దండె కిషన్, వేణు, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

స్కూల్ అగ్రిమెంట్ రద్దు చేయాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రామగిరి: సెంటినరీకాలనీలో సింగరేణి లీజుకు ఇచ్చిన పాఠశాల అగ్రిమెంట్‌ను రద్దు చేయాలని టీబీజీకేఎస్ ఆర్జీ–3 డివిజన్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం జీఎం సుధాకర్‌రావుకు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్మికుల పిల్లల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పాఠశాల లీజ్ అగ్రిమెంట్‌ను వెంటనే రద్దు చేయాలని కోరారు. స్కూల్ ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మించాలని, టాయ్‌లెట్స్, సైకిల్ స్టాండ్, పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. కాంతాల కిషన్ రెడ్డి, జక్కుల దామోదర్‌రావు, రామారావు, శ్రీకాంత్‌రావు, వినయ్, క్రాంతి ఉన్నారు.

ట్రినిటిలో ఫ్రెషర్స్‌డే



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ట్రినిటి ఇంజినీరింగ్ కాలేజీలో శుక్రవారం డిప్లొమా విద్యార్థులు ఫ్రెషర్స్ డే జరుపుకున్నారు. విద్యార్థినులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ట్రినిటి అకడమిక్ డైరెక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ మణిగణేశన్, ఏఈ రాజు, సురేశ్, రాజిరెడ్డి, నటరాజన్, ప్రభాకర్, కృష్ణయ్య, అశోక్, రాజేందర్, మధుశేఖర్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



పాలకుర్తి: మండల పరిధిలోని బసంత్‌నగర్ ఇండియా మిషన్ సెకండరీ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీఈటీ కృష్ణమూర్తి తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన అక్షర, మధురిమశెట్టి, ఎండీ.రిజ్మా, రిత్విక్, రితికేష్, విశ్వవిరాట్, శివసాయి, నవతేజ్, ఆర్యన్, హర్ష, హర్షిత్, వర్షిత్, వరుణ్‌గుప్తా, మణిచరణ్ ప్రతిభ కనబరిచారు. 16, 17 తేదీల్లో భువనగిరిలో జరిగే రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో పాల్గొంటారని కృష్ణమూర్తి వివరించారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు..

గోదావరిఖనిటౌన్: పెద్దపల్లి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎన్టీపీసీ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి అండర్–14 బాలికల కబడ్డీ పోటీల్లో పట్టణంలోని అడ్డగుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థిని బి.శిరీష రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ ఎస్.వెంకటేశ్వర్‌రావు, ప్రధానోపాధ్యాయులు జ్యోతి, పీఈటీ రాహుల్ అభినందించారు.

ఘనంగా ఇంజినీర్ల దినోత్సవం



కోల్‌సిటీ: నివాళి అర్పిస్తున్న మేయర్, ఇంజినీర్లు



కోల్‌సిటీ: సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు



సుల్తానాబాద్‌లో..



కమాన్‌పూర్: సన్మానిస్తున్న రామకృష్ణారెడ్డి

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఇంజినీర్స్ డే నిర్వహించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి మేయర్ బంగి అనిల్‌కుమార్ పూలమాల వేసి నివాళి అర్పించారు. కమిషనర్ నాగేశ్వర్, ఈఈ సుచరణ్, డిప్యూటీ కమిషనర్ త్రయంబకేశ్వర్‌రావు పాల్గొన్నారు. స్థానిక లయన్స్ భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎఫ్‌సీఐలో ఇంజినీర్‌గా పని చేసిన మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణతోపాటు సింగరేణి ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్, కాళేశ్వరం ప్రాజెక్ట్ అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నళిని, మున్సిపల్ కార్పొరేషన్ ఏఈ తేజస్వినిని సన్మానించారు.

ఇంజినీర్లకు సన్మానం

సుల్తానాబాద్: మండల కేంద్రంలో అదనపు సహాయ ఇంజినీర్ రంగు శంకర్‌య్యను, ఇతర ఇంజనీర్లను శుక్రవారంలయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ప్రతినిధులు సన్మానించారు.

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లిలో శుక్రవారం కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్‌డే నిర్వహించారు. సింగరేణితో పాటు వివిధ హోదాల్లో పనిచేస్తున్న ఇంజనీర్లను క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి సన్మానించారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెమొంటోలు అందజేశారు.

బీఆర్ఎస్‌లో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న జెడ్పీచైర్మన్ పుట్ట మధు

రామగిరి: మండలంలోని నాగెపల్లికి చెందిన ఉమ్మడి కరీంనగర్ డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్లె రామ్మూర్తి శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనను పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేషి రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎన్టీపీసీ రామగుండం సీజీఎం పాండుకు సన్మానం



సన్మానిస్తున్న బాబర్ సలీంపాషా

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం–తెలంగాణ ప్రాజెక్టు చీఫ్ జనరల్ మేనేజర్ కేదార్ రంజన్ పాండును ఐఎన్టీయూసీ జాతీయ సీనియర్ కార్యదర్శి బాబర్ సలీంపాషాతో పాటు పలువురు సన్మానించారు. శుక్రవారం ప్రాజెక్టు పరిపాలన భవనంలోని సీజీఎం చాంబర్‌లో ఐఎన్టీయూసీతో పాటు పలు యూనియన్లకు చెందిన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కాంట్రాక్టు కార్మికులకు అలవెన్సు ఒప్పందం జరిగిన క్రమంలో సీజీఎంకు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఉద్యోగ గుర్తింపు సంఘం అడిషనల్ జనరల్ సెక్రటరీ కందుల స్వామి, కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు భూమల్ల చందర్, నాగభూషణం, కొమురయ్య, ఇజ్జగిరి భూమయ్య పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న సీఐ జగదీశ్

ఓదెల: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సుల్తానాబాద్ సీఐ జగదీశ్ సూచించారు. మండలంలోని పొత్కపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి పోలీస్ కళాబృందం ప్రదర్శనలు చేశారు. సీఐ మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ, ఆధార్‌కార్డు వివరాలు అడిగితే చెప్పొద్దన్నారు. పొత్కపల్లి ఎస్సై నూతి శ్రీధర్, సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ ఉద్యమకారుడి మృతికి బాధ్యత వహించాలి

రామగుండం: ఉద్యమకారుడి మృతికి సీఎం కేసీఆర్ బాధ్యత వహించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాడ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం అంతర్గాంలో ఇటీవల మృతి చెందిన కుక్క మల్లయ్యకు సంతాపం ప్రకటించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులపై వివక్ష చూపిస్తున్న సీఎం కేసీఆర్ వైఖరిని నిరసిస్తూ కరీంనగర్ జిల్లా దుబ్బపల్లికి చెందిన కుక్క మల్లయ్య ఇటీవల అమరవీరుల స్తూపం వద్ద పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు రూ.10వేల కోట్ల నిధులతో ప్రత్యేకంగా సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగావకాశం, మృతిచెందిన ఉద్యమకారులకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. సంతాప కార్యక్రమంలో ఉద్యమకారులు పాల్గొన్నారు.

✦ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

సుల్తానాబాద్: సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత, కమిషనర్ మల్లికార్జునగౌడ్ కోరారు. పట్టణంలోని పలు కాలనీల్లో శుక్రవారం దోమల నివారణ కోసం మున్సిపల్ సిబ్బంది స్ప్రే చేశారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉన్నప్పుడే రోగాలు రాకుండా అరికట్టవచ్చని, ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీమొద్దీన్ ఉన్నారు.

✦ ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం

పాలకుర్తి: మండలంలోని కన్నాలకు చెందిన మైనార్టీ నాయకులు శుక్రవారం మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. గ్రామంలోని జామా మసీద్ ఆవరణలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.4లక్షల సీడీపీ నిధులను ఎమ్మెల్యే మంజూరు చేసిన సందర్భంగా పార్టీ మైనార్టీ నాయకురాలు గౌసియాబేగం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు.

✦ రెండోవిడత గొర్రెల పంపిణీ

ఓదెల: మండలంలోని హరిపురం గ్రామంలో రెండో విడత కింద మంజూరైన ఆరు యూనిట్ల గొర్రెలను శుక్రవారం పశువైద్యాధికారి మౌనిక ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండేటి మధు, పెద్దపల్లి మార్కెట్ డైరెక్టర్ అమ్ముల బిక్షపతి పాల్గొన్నారు.

✦ ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్ ఆదర్శ విద్యాలయంలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న తూర్పాటి సంపత్‌కుమార్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సందర్భంగా శుక్రవారం పాఠశాలలో సన్మానించారు. ప్రిన్సిపాల్ పద్మశ్రీ, పాఠశాల కమిటీ అధ్యక్షుడు బాలకృష్ణ ఉన్నారు.

✦ గొర్రెలకు దాణా పంపిణీ

ధర్మారం: మండలంలోని నందిమేడారంలో రెండో విడతలో పంపిణీ చేసిన గొర్రెలకు ప్రభుత్వం మంజూరు చేసిన దాణా బస్తాలను శుక్రవారం ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, సహకార సంఘాల ఫోరం జిల్లా అధ్యక్షుడు బలరాంరెడ్డి పంపిణీ చేశారు.

✦ ప్రజా సంక్షేమంపై పట్టింపు లేదు

పెద్దపల్లిరూరల్: ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితే తమ బతుకులు బాగుపడతాయని భావిస్తే.. కేసీఆర్ సీఎం అయ్యాక ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోకుండా కుటుంబ పాలన సాగిస్తున్నారని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష ఆరోపించారు. జిల్లా కేంద్రంగా మారిన పెద్దపల్లిలో డ్రైనేజీలు లేక మురుగునీళ్లు రోడ్లపై పారుతున్నాయన్నారు. పలు గ్రామాలకు చెందిన నాయకులకు శుక్రవారం ఆమె కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు వెంకటేశ్, గోపాల్, అనిల్, రియాజ్, శారద, బబ్లు, అజీం, రాజన్న, నీల, పద్మ, తిరుమల, రాజవ్వ, సమత, కళ్యాణ్, రాజ్‌కుమార్ ఉన్నారు.

✦ ఎన్టీపీసీ టీటీఎస్‌లో ఎస్‌జీఎఫ్ క్రీడలు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలు రెండో రోజు కొనసాగాయి. శుక్రవారం టెంపరరీ టౌన్‌షిప్‌లోని జెడ్పీహెచ్ఎస్‌క్రీడా మైదానంలో రామగుండం జోన్ క్రీడా పోటీల్లో భాగంగా బాలికలకు అండర్–14, 17 విభాగంలో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించగా ఖోఖోలో ఎన్టీపీసీ జట్టు విజయం సాధించింది. ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, పెద్దపల్లి జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్, లక్ష్మణ్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

✦ ఉచిత వైద్యశిబిరం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని చీకురాయిరోడ్డులో శుక్రవారం బస్తీ దవాఖాన వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ హైందవి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆయుష్మాన్‌భవ హెల్త్‌కార్డుల రిజిస్ట్రేషన్ చేశారు.

అల్ఫోర్స్‌లో ముందస్తుగా గణేశ్ ఉత్సవాలు



గణేశ్ ప్రతిమలతో విద్యార్థులు

సుల్తానాబాద్: సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తుగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించారు. విద్యార్థులు వినాయకుని జీవిత చరిత్రపై చేసిన నృత్యాలు ఆకర్షించాయి. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.నరేందర్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

గర్రెపల్లిని ఆదర్శంగా తీసుకోవాలి

సుల్తానాబాద్: స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్–2023కి ఎంపికైన గర్రెపల్లి గ్రామాన్ని మిగతా గ్రామాల ప్రజాప్రతినిధులు ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ బాలాజీరావు సూచించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్ వీరగోని సుజాత, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్‌ను ఆయన సన్మానించారు. ఎంపీడీవో చంద్రకళ, నాయకులు రమేశ్‌గౌడ్, రాంరెడ్డి, ఎంపీవో అలీ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఫకీర్‌యాదవ్, మధు ఉన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో వసతులు ఏర్పాటు చేయాలి



రోగులతో మాట్లాడుతున్న సునీల్‌రెడ్డి

మంథని: మంథని ప్రభుత్వాసుపత్రిలో పేదలకు సరైన వైద్యం, వసతులు లేకున్నా.. స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, జెడ్పీచైర్మన్ పుట్ట మధు పట్టించుకోవడం లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన ఆస్పత్రిని సందర్శించి రోగులతో మాట్లాడారు. ఆస్పత్రి శిథిలావస్థకు చేరినా పక్కా భవనం కట్టించే పరిస్థితుల్లో నాయకులు లేరని, ఇది వారి అసమర్థతకు నిదర్శనమన్నారు. ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా అధికార ప్రతినిధి పోతరవేన క్రాంతికుమార్, అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి, నాయకులు సబ్బని సంతోష్, ఎడ్ల సదాశివ్ ఉన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

ముత్తారం: మండలంలోని ఓడేడ్‌కు చెందిన మొగిలి నరేశ్‌తో పాటు 50మంది శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. పార్టీ నాయకులు బిరుదు గట్టయ్య, క్రాంతికుమార్, పెయ్యల కుమార్, కెక్కర్ల మహేశ్, కారబోయిన మల్లిక్, నవీన్‌శర్మ, ప్రశాంత్ పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయం ప్రారంభం

రామగిరి: మండలంలోని రత్నాపూర్ గ్రామంలో శుక్రవారం బీజేపీ కార్యాలయాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్ రెడ్డి ప్రారంభించారు.

గృహలక్ష్మిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల వాగ్వాదం



వాదించుకుంటున్న నాయకులు

ముత్తారం: మండలంలోని సీతంపల్లిలో గృహలక్ష్మి పథకంపై శుక్రవారం కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి, దళితబంధును అర్హులకు కాకుండా బీఆర్ఎస్ పార్టీ వ్యక్తులకే ఇస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను తమ పార్టీ వ్యక్తులకే ఇచ్చారనే విషయం మరిచి మాట్లాడుతున్నారని ఇరు పార్టీల నాయకులు విమర్శలు చేసుకున్నారు. గృహలక్ష్మి పథకంలో సీతంపల్లిలో 11 మంది లబ్ధిదారులు ఎంపికయ్యారు. 11 మందిలో సింగరేణి ఉద్యోగం చేస్తున్న కుటుంబానికి గృహలక్ష్మి పథకంలో ఇల్లు ఎలా ఇస్తారని, మిగిలిన వారు కనీసం అర్హులు కూడా కాదని కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ గంగుల రాజలింగు, ఉపసర్పంచ్ లింగం రామయ్య, పార్టీ గ్రామ అధ్యక్షుడు కురాకుల పర్వతాలు స్థానిక ఎంపీపీ జక్కుల ముత్తయ్య, సర్పంచ్ పులిపాక నాగేష్, ఉపసర్పంచి జక్కుల ఓదెలును ప్రశ్నించారు. అధికారుల తప్పిదంతో సింగరేణి ఉద్యోగం చేస్తున్న వ్యక్తికి ఇల్లు మంజూరు చేయడంతో ఒకే గ్రామానికి చెందిన ఇరుపార్టీల నాయకులు గొడవకు దిగడం స్థానికులను విస్మయానికి గురిచేసింది.

స్వచ్ఛ శుక్రవారం



చెత్త తొలగిస్తున్న కార్మికులు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని 8వవార్డులో స్వచ్ఛ శుక్రవారంలో భాగంగా చెత్తచెదారం తొలగించి, డ్రైనేజీలను శుభ్రం చేశారు. కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి, రాజు, జయరాజ్, కరుణాకర్, ఎల్లమ్మ, సతీశ్, శంకర్, అనంత ఉన్నారు.

గ్రామాల్లో డ్రైడే ఫ్రైడే

ఎలిగేడు: మండలంలోని 12 గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు డ్రైడే ఫ్రైడే నిర్వహించారు. ధూళికట్టలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సర్పంచ్ కావేరి, ఎంఈవో కవిత ఆధ్వర్యంలో జీపీ సిబ్బంది పిచ్చిమొక్కలను తొలగించారు.

ముత్తారం: ముత్తారంలో శుక్రవారం స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ తూటి రజిత, కార్యదర్శి సంతోష్ పారిశుద్ధ్య పనులు చేయించారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో వేణుమాధవ్ స్వచ్ఛత కార్యక్రమాన్ని పరిశీలించారు.

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో స్వచ్ఛ శుక్రవారం నిర్వహించారు. గ్రామాల్లో రోడ్ల వెంట పిచ్చి మొక్కలను తొలగించారు. ఎంపీవో కిరణ్, సర్పంచులు సంతోష్‌రావు, ఈర్ల మల్లేశం, పద్మశ్యాం, వీరయ్య, తిరుపతి, ఎల్లయ్య, కార్యదర్శులు లచ్చయ్య, అంజలీధర్, శరత్, సంతోష్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

కోర్టుకెళ్లడం ఉపసంహరించుకోవాలి

రామగిరి: డీపీఈ గైడ్‌లైన్స్ పేరుతో కార్మికుల వేతనాలు తగ్గించాలని గని అధికారుల సంఘం కోర్టుకు వెళ్లడం ఉపసంహరించుకోవాలని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు మంద నరసింహరావు అన్నారు. శుక్రవారం ఆర్జీ–3 పరిధిలోని ఏపీఏలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. అధికారుల వేతనాల కంటే కార్మికులకు 11వ వేతన ఒప్పందం ద్వారా పెరుగుదల అధికంగా ఉందన్న అక్కసుతో గని అధికారుల సంఘం కోర్టుకు వెళ్లిందని, దాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందన్నారు. ఆర్జీ–3 డివిజన్ కార్యదర్శి దొమ్మటి కొమురయ్య, నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

జ్యోతినగర్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు సీఐటీయూ నాయకులు వినతిపత్రం అందించారు. శుక్రవారం ఎన్టీపీసీ రామగుండంలో మంత్రికి వినతి పత్రం అందించామని, సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.21వేలు చెల్లించాలని తదితర డిమాండ్లపై వినతిపత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. మున్సిపల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సావనపల్లి వెంకటస్వామి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బిక్షపతి, జిల్లా నాయకులు సీహెచ్ చందు, ఎస్ గట్టయ్య పాల్గొన్నారు.

ముగిసిన ఎస్‌జీఎఫ్ మండలస్థాయి క్రీడలు



క్రీడాకారులతో ఎస్‌జీఎఫ్ నిర్వాహకులు

సుల్తానాబాద్: జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మూడు రోజులుగా సుల్తానాబాద్‌లోని సెయింట్ మేరీస్ పాఠశాలలో జరుగుతున్న మండలస్థాయి పాఠశాలల అండర్ 14, 17 బాలబాలికల క్రీడా పోటీలు శుక్రవారంతో ముగిశాయి. విజేతలుగా నిలిచిన జట్లకు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ట్రోఫీలు అందజేశారు. ఎస్‌జీఎఫ్ కన్వీనర్ దాసరి రమేశ్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, ఫాదర్ అశోక్ రెడ్డి, పెద్దపల్లి జూడో సంఘం ఉపాధ్యక్షుడు బైరగోని రవీందర్‌గౌడ్, భారత జట్టు ఖోఖో మాజీ క్రీడాకారుడు గెల్లు మధుకర్ యాదవ్, సంధ్య, అసియాబేగం, సునీత, ఇక్బాల్, సంపత్, శివ, అజ్జు, సత్యం, రమేశ్, నవీన్, ప్రవీన్, శేఖర్ పాల్గొన్నారు.